ఆర్‌బిఐ/2006-07/48

డిపిఎస్‌ఎస్ (సి.ఒ) నం.5/04.01.01/2006-07

ఎలక్ట్రానిక్ క్లియరింగ్ సర్వీస్ (డెబిట్ క్లియరింగ్)లో పాల్గొంటున్న

బ్యాంకులన్నింటికీ

**ఆర్యా,**

## ఎలక్ట్రానిక్ క్లియరింగ్ సర్వీస్-డెబిట్ క్లియరింగ్-వినియోగదారుని ఆదేశాలు

ఎలక్ట్రానిక్ క్లియరింగ్ సర్వీసెస్ పద్ధతిలో లావాదేవీలు వేగవంతంగా నిర్వహించబడుతున్న విషయం మీకు తెలిసిందే. క్రెడిట్ క్లియరింగ్ వ్యవహారాలతో పోలిస్తే, డెబిట్ క్లియరింగ్ వ్యవహారాల పెరుగుదల ఎక్కువగా ఉంది, అనేక ఉపయుక్త కంపెనీలు/బ్యాంకులు, బిల్లుల వసూలుకు, నెల వాయిదాల చెల్లింపుల వసూలుకు సంబంధించి, ఈ పద్ధతిని వినియోగించుకొనడం జరుగుతూఉంది.

2. ఇసిఎస్ (డెబిట్) లక్ష్య ఖాతాదారులు, వినియోగ సంస్థలకు వారి ఖాతాలలోని డెబిట్‌ను పెంచే నిమిత్తం జారీ చేయబడిన ఆదేశాల యొక్క సామర్థ్యంపై ఆధారపడి పనిచేస్తుంది. ఈ ఆదేశాలకు సంబంధించిన ఒక కాపీ ఖాతాదారుచే గానీ లేదా వినియోగసంస్థచే గానీ, ఇసిఎస్ (డెబిట్ క్లియరింగ్) ద్వారా, జారీచేసిన డెబిట్‌కు సంబంధించిన నిర్దేశం యొక్క విలువను పరిశీలించే నిమిత్తం బ్యాంకుకు పంపబడుతుంది.

3. ఇటీవల ఆర్‌బిఐ నిర్వహించిన అనధికృత సర్వేలో అనేక బ్యాంకుల శాఖలు నిర్దేశిత ఫారాల ద్వారా సమర్పించిన అభ్యర్థనలను సరైన క్రమంలో నిర్వహించడం లేదని తెలియవచ్చింది. సాధారణ విధానంలో వలెనే క్లియరింగ్‌హౌస్ నుండి అందుకున్న ఇసిఎస్ (డెబిట్) ఫైలు ప్రకారం మాత్రమే బ్యాంకు శాఖలు డెబిట్లను పెంచుతాయి. ఐసిఎస్ (డెబిట్) ఆదేశాలకు సంబంధించి, బ్యాంకులు వినియోగిస్తున్న ఏదైనా సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి, ఇసిఎస్ (డెబిట్) ఆదేశాన్ని నమోదు చేయగలిగిన సదుపాయం కల్పింపబడలేదు. ఒకవేళ కల్పించినప్పటికీ, ప్రత్యేకంగా ఖాతాదారులకు, వివిధ వినియోగసంస్థలకు, ఇసిఎస్ ద్వారా డెబిట్‌ను పెంచడానికి ఒకటి లేదా రెండు ఆదేశాలు ఉద్దేశింపబడినవి.

4. ఈ సందర్భంగా డెబిట్ ఆదేశాల నిర్వహణ విధానం, బ్యాంకు నిర్వహణలో ఒక భాగంగా మాత్రమే ఉంటుందని పేర్కొనవచ్చు. ప్రతి వ్యవహారానికి సంబంధించి ఈ ఆదేశాలకు ఒక చెల్లుబాటు లేదా గరిష్ట కాలవ్యవధి అనేది నిర్దేశితమై ఉండవచ్చు. ఈ చెల్లుబాటు లేదా గరిష్ట కాలవ్యవధి ప్రతి ఒక్క ఆదేశానికీ మారుతూ వస్తుంది. డిసెంబరు 23, 2005న మాచే జారీ చేయబడిన సర్క్యులర్ నం. డిపిఎస్‌ఎస్ (సిఒ) నం.950/04.01.01/2005-2006 ద్వారా వినియోగదారు యొక్క విత్‌డ్రా నిర్దేశాలను, చెక్కుల క్లియరింగ్‌పద్ధతిలో చెల్లింపు నిలిపివేత నిర్దేశాలను సమానంగా పరిగణించవలసి ఉంటుందని మేము సూచించడం జరిగింది. కాబట్టి ఆదేశాల జారీ మరియు వాపసు ప్రక్రియలు ఏవైనా ఉన్నట్లయితే, వాటిని నమోదు చేయడంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

5. ఇసిఎస్ (డెబిట్) లావాదేవీలకు సంబంధించి రోజువారీ పద్ధతిన వినియోగదారుల ఆదేశాల నిర్వహణ విధానాన్ని ప్రవేశపెట్టడానికి చర్యలను తీసుకోవలసిందిగా మిమ్మల్ని కోరుతున్నాను.

దయచేసి లేఖ అందినట్లుగా తెలియచేస్తూ, పై అంశాల పాటింపును అనుపాలన చేయండి.

మీ విశ్వాసపాత్రుడు

(కె.ఎన్.కృష్ణమూర్తి)

జనరల్ మేనేజర్